ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

బుధవారం 13-05-2026 పేజీలు : 7




## బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి..

2 పేజీలో...




## కేంద్రమంత్రి తనయుడిని వెంటనే అరెస్టు చేయాలి



6 పేజీలో...

## మహబూబ్ నగర్ డీఈవోపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాలయుగంధర్ గౌడ్



2 పేజీలో...

## డిజీపినీ కలిసిన మంత్రి వాకిటి



5 పేజీలో...

## దేవాలయాలు సమాజ ఐక్యతకు ప్రతీకలు :



2 పేజీలో...

మహబూబ్ నగర్ అర్బన్ మే 12 (విజన్ ఆంధ్ర) మహబూబ్‌నగర్ పట్టణంలోనిలోని సింహగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆంజనేయ స్వామి, గరుత్మంతుడి సుధామూర్తుల విగ్రహాలను ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహాలకు ఘుజమాలలు వేసి భక్తి శ్రద్ధలతో అలంకరించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా,

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం కోసం స్థల పరిశీలన

- వనపర్తి డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి



## జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి



2 పేజీలో...

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి: మంత్రి జూపల్లి



వనపర్తి మే 12(విజన్ ఆంధ్ర బ్యూరో) :కొల్లాపూర్ నియోజక పరిధిలోని చిన్నంబావి, వీపనగండ్ల, పానగల్ మండలాలు, ఎదుల మండలంలోని 5 గ్రామ పంచాయతీలకు వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మంగళవారం వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూడు మండలాల గ్రామ సర్పంచులు, ఎ. ఈ లు సైతం పాల్గొన్న సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.తాగు నీటి సమస్య ఉన్న గ్రామ సర్పంచులు ఒక్కో గ్రామ పంచాయతీ వారిగా తమ సమస్యలను మంత్రి దృష్టికీ తీసుకువచ్చారు. ఉన్న మిషన్ భగీరథ అధికారులు, ఎ. ఈ లు సమస్యకు గల



కారణాలను, సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి 2040 జనాభా అంచనా ప్రకారం రూపొందించిన మిషన్ భగీరథ తాగు నీరు 2026 నాటికే ప్రజలకు పూర్తిస్థాయిలో అందకపోవడం ఏంటనీ ప్రశ్నించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కార మార్గాలను అన్వేషించి ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. వచ్చే వారంలో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్.అండ్

2 పేజీలో...

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.







2 పేజీలో...

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

వనపర్తి, విజన్ ఆంధ్ర బ్యూరో మే 12:రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన వరి ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తరలించేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.అలాగే నారాయణ్‌పేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను తో కలిసి పాల్గొన్నారు.మంగళవారం ఉదయం మొక్క జొన్న, వరి కొనుగోలు పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు, ప్రధాన కార్యదర్శితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, గోదాములు, ట్రాన్స్పోర్ట్, హమాలీల సమస్యలు జిల్లాస్థాయిలోనే కలెక్టర్లు పర్యవేక్షించి పరిష్కరించుకోవాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత కలక్టర్లదే అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు 10 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి మిల్లులకు, గోదాములకు తరలించాలని ఆదేశించారు. సెక్టార్ వారిగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ఒప్పందం చేసుకున్న దానిప్రకారం స్వంత వాహనాలతో సహా వారు చెప్పిన అద్దె వాహనాలు అన్ని ధాన్యం తరలించేందుకు కేటాయించాల్సిందే అని తెలిపారు. ఒకవేళ ఒప్పందం ప్రకారం లారీలు పెట్టుకుంటే వెంటనే చీటింగ్ కేసు బుక్ చేయాలని, గత సీజన్ తో పాటు ఈ సీజన్ డబ్బులు సైతం

1 పేజీ తరువాయి

## జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో12:జనాభా గణన-2027లో భాగంగా ఏడాది మొదట ఇండ్ల గణన నిర్వహిస్తున్నందున, ఎన్యూమరేటర్లు నిర్దేశిత వివరాలన్నీ నమోదు చేసుకుని గణనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళ వారం చిట్యాల, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు పోచమ్మ గుడి ప్రాంతంలో సంబంధిత బ్లాక్ ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ గణనను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ లో భాగంగా ప్రతి ఇంటిని తప్పనిసరిగా కవర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఎన్యుమరేటర్ తమకు కేటాయించిన బౌండరీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మూడు రోజుల్లో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్లు, సందులు, ఇంటి నంబర్లు, లైన్ నంబర్లను స్పష్టంగా గుర్తిస్తూ పెన్సిల్‌తో మ్యాప్ రూపొందించు కోవాలని సూచించారు. ఇంటి నంబర్లు, లైన్ నంబర్లను మార్కర్ ఆధారంగా నమోదు చేస్తే భవిష్యత్తులో పరిశీలన, రీవెరిఫికేషన్ సులభమవుతుందని తెలిపారు. తమ బ్లాక్ పరిధిలో రోజుకు కనీసం 20 ఇళ్లను కవర్ చేస్తే నిర్ణీత గడువులోగా ఇండ్ల గణన ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. గణన సిబ్బంది ఇంటింటికి వెళ్లే సమయంలో తప్పనిసరిగా అధికారిక ఐడి కార్డు వేసుకోవాలని, ప్రజల్లో అనుమానాలు లేకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శానిటేషన్ వాహనాలు, వాట్సాప్ గ్రూపులు, మహిళా సంఘాలు, ఆర్పీలు మరియు స్థానిక చానల్స్ ద్వారా గణనపై ప్రజలకు అవగాహన కలిగేలా పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న గణనను కూడా సంబంధిత చార్జ్ అధికారులు క్షేత్రస్థాయిలో తరచు పరిశీలి ంచాలన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసిన కుటుంబాల వివరాలను కూడా సరి చూసుకొని సంబంధిత యాప్ లో ఖచ్చితమైన గణా ంకాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. జనగణన విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. సి.పి.ఓ హరికృష్ణ, సూపర్వైజర్లు, ఎన్నుమరేటర్ లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

1 పేజీ తరువాయి

అర్చకులు వేద ఆశీర్వాదాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.దేవాలయ అభివృద్ధిలో భాగంగా ముడా నిధుల కింద రూ.10 లక్షల వ్యయంతో గ్రీనరీ అభివృద్ధి, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సమాజ ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయ క్షేత్రపాలకులైన గరుత్మంతుడు, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనతో ఆలయం సంపూర్ణ రూపాన్ని సంతరించుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాలను ఆవిష్కరించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆలయం దేదీప్యమానంగా వెలుగుతూ భక్తుల కోరికలను శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారు నెరవేర్చాలని ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, దేవాలయ సుందరీకరణ కమిటీ అధ్యక్షులు పోల శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ కృష్ణయ్య, తిరుపతి నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ డీఈవోపై వెంటనే చర్యలు తీసుకోవాలి

– డైరెక్టరేట్ నుంచి విచారణకు ఆదేశాలు వచ్చినప్పటికీ తాత్సారం చేయడం ఎందుకు?
– అవినీతి అధికారికి కొమ్ముకాస్తున్న అధికారులను బయటికి లాగుతాం – తక్షణమే ప్రవీణ్‌కుమార్ పై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తాం –
బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

మహబూబ్నగర్ మే 12 : (విజన్ ఆంధ్ర) అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మహబూబ్ నగర్ డీఈవోపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆయనను కాపాడుతున్న ఉన్నతాధికారి ఎవరో బయటపెడతామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించారు.మంగళవారం సైఫాబాదులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ గారికి 18 నెలల క్రితం ఖమ్మం డీఈవో కార్యాలయంలో ఏడిగా పోస్టింగ్ ఇచ్చి, మహబూబ్ నగర్ డీఈవోగా ఇంచార్జి బాధ్యతలు ఇచ్చారన్నారు.ఏడిగా జాయిన్ కాకపోవటంతో ఖమ్మం

1 పేజీ తరువాయి

### తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి: మంత్రి జూపల్లి

బి శాఖకు మంజూరు అయిన ప్లాన్, నాన్ ప్లాన్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి – కొల్లాపూర్ వెంగళాయపల్లి రోడ్డు విస్తరణ పనులు, కేతేపల్లి సి.సి రోడ్డు పనులు మధ్యలో ఎందుకు ఆగిపోయాయని ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరును ప్రశ్నించారు. ఒక్కో పనిలో దాదాపు 50 లక్షల పనులు పూర్తి అయ్యాయని, కానీ ఇప్పటి వరకు పని చేసిన దానికి డబ్బులు మంజూరు కానందున కాంట్రాక్టర్లు పనులు ఆపేశారని మంత్రి దృష్టికీ తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి మధ్యలో ఆగిపోయిన అన్ని పనులకు తన రిఫరెన్స్ తో ప్రభుత్వానికి లేఖలు రాయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ సుబ్రమణ్యం, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఆర్ అండ్ బి ఈ.ఈ దేశ్యా నాయక్, ఎస్.ఈ మిషన్ భగీరథ, ఈ.ఈ అంజద్ పాషా, ఎస్.డి.సి తిరుపతయ్య, డి. ఈ లు, ఎ.ఈ లు, ఇతర అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం కోసం స్థల పరిశీలన

వనపర్తి రూరల్ మే 12 (విజన్ ఆంధ్ర ):జిల్లా కాంగ్రెస్ పార్టీకి శాశ్వత జిల్లా కార్యాలయ నిర్మాణం దిశగా కీలక అడుగులు పడబోతున్నాయని, పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా ప్రశాంత వాతావరణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన కార్యాలయాన్ని నిర్మించేందుకు చర్యలు ప్రారంభమైనట్లు వనపర్తి డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి రాజపేట శివారులోని 73 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, హద్దులను గుర్తించారు. సుమారు ఒక ఎకర విస్తీర్ణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవంద, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ సర్వేర్లు ఉన్నారు.

### క్రీడల్లో గెలుపోటములు సమానంగాస్వీకరించాలి.

ఊట్కూర్, మే 12 ( విజన్ ఆంధ్ర) క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందని అమీన్ పూర్ సర్పంచ్ టప్ప నాగేష్, మాజీ మండల రైతుబంధుసమితి అధ్యక్షులు నర్సప్పోళ్ల సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రామ్ రెడ్డిఅన్నారు. మంగళవారం ఊట్కూర్ మండల పరిధిలోని అమీన్ పూర్ లో దివంగత మాజీ సింగిల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం



నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ప్రథమ బహుమతి దివంగత మాజీ విండో చైర్మన్ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ప్రథమ బహుమతి రూ. 22222 ఆయన కుమారులు శివారెడ్డి, సుధాకర్ రెడ్డి రామ్ రెడ్డి అందజేయగా ద్వితీయ బహుమతి దివంగత మొగులప్ప స్మారకార్థం ఆయన కుమారుడు కృష్ణయ్య గౌడ్ రూ.12111 నగదు అందజేయగా ఎండిసాఫీమెమోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఒబ్లాపూర్ మాజీ సర్పంచ్ భీం రెడ్డి, నాయకులు గ్రామస్తులు శేఖర్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, దొబ్బలి రమేష్ , శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

కలెక్టర్ తిరస్కరించడంతో అక్కడి నుంచి సూర్యాపేట డిఈఓ కార్యాలయ ఏడిగా పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఖమ్మంలో ఏడిగా జాయిన్ కాకుండా... మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయానికి సక్రమంగా రాకుండా 18 నెలల పాటు జీతం పొందని ప్రవీణ్ కుమార్ కు మళ్లీ సూర్యాపేట ఏడిగా పోస్టింగ్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.ఉన్నతాధికారులు ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని, ఇలాంటి అవినీతి అధికారికి కొమ్ముకాయటం సరికాదన్నారు.అక్రమ డిప్యూటేషన్లు, పాఠశాలలకు అక్రమ అనుమతులు, అక్రమ అప్ గ్రేడ్లు, కార్పొరేట్ పాఠశాలలకు తక్షణమే అనుమతులు ఇవ్వడం వంటి తదితర అక్రమాలకు పాల్పడుతున్న డిఇఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోజు టీచర్లకు అందుబాటులో లేకుండా, ఫైళ్లు క్లియరెన్స్ చేయకుండా కేవలం సాయంకాలం పూట మాత్రమే విధులకు హాజరై లంచాలు తీసుకోవడానికి అలవాటు పడ్డారని విమర్శించారు. పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించకపోవడం, ప్రభుత్వ ఉద్దేశాన్ని నెరవేర్చకపోవడం వంటి ఒంటెద్దు పోకడలు చేస్తున్నాడని, డీఈవో నిర్వాకం వల్ల కొంతమంది కేజీబీవి టీచర్లకు ఏడాది నుంచి జీతాలు కూడా రావటం లేదని మండిపడ్డారు.మహబూబ్ నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే ఇలాంటి అవినీతి అధికారుల తీరు వల్ల ప్రభుత్వ లక్ష్యానికి జిల్లాలో తూట్లు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.టీచర్ల ఇబ్బందులు గుర్తించకుండా ఎంతసేపు తనకు వచ్చే లంచాలకే ప్రాధాన్యత ఇస్తున్న డీఈఓపై ఆర్జేడీ సోమిరెడ్డి ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు.రెండు మూడు రోజుల్లో డీఈవోపై చర్యలు తీసుకోకపోతే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు యశ్వంత్ గౌడ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

### ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

ఇవ్వకుండా నిలుపుదల చేయాలని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులు పనిచేస్తూ రవాణా వాహనాల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న లారీ అసోసియేషన్ లతో మాట్లాడి జిల్లాకు సంబంధించిన అన్ని లారీలు, డి.సి.యం. లు ధాన్యం తరలించేందుకు వినియోగించుకోవాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ గోదాములు ధాన్యం నిల్వలకు తీసుకోవాలని, గోదాములను గుర్తించి జాబితా ఇవ్వాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. గోదాములతో పాటు సీజ్ చేసిన రైస్ మిల్లులను ధాన్యం నిల్వ చేసేందుకు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులో లేదా గోదాములో డౌన్లోడ్ చేసుకోవాలని అవసరమైతే పోలీస్ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు. అగ్రిమెంట్ చేసుకున్న అన్ని 53 మిల్లులకు ప్రతి రోజు వడ్లు పంపించి వెంటనే డౌన్లోడ్ జరిగేవిధంగా చూడాలన్నారు. అన్ని మిల్లుల వద్ద ప్రభుత్వ సిబ్బందిని పెట్టి రోజువారీ వడ్లు డౌన్లోడ్ ప్రక్రియను పర్యవేక్షించి నివేదిక ఇచ్చేవిధంగా చూడాలని చెప్పారు.హమాలీల సమస్య లేకుండా చూడాలని లేబర్ కమిషనర్ ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం పెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు వచ్చిన మొత్తం ధాన్యం ఎంత ఈ రోజు కొనుగోలు చేసి తరలించిన ధాన్యం ఎంత అనే వివరాలు ప్రతి రోజు నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈరోజు నుండి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు రోజువారీ డేటాను మీడియాకు ఇవ్వాల్సిందిగా సూచించారు. రానున్న 15 రోజులు అదనపు కలెక్టర్ రెవెన్యూ తో సహా సివిల్ సప్లై, మార్కెటింగ్, వ్యవసాయ, డి.ఆర్.డి.ఓ, డి.సి.ఓ, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు అన్ని వడ్లు కొనుగోలు పైనే దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ రెవిన్యూ వినోద్ కుమార్, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా సివిల్స్ పై అధికారి కాశీ విశ్వనాథ్, డి.ఎం. ఆంజనేయులు జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు కోపరేటివ్ అధికారి బి రాణి ట్రాన్స్పోర్ట్ అధికారి మానస మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ డిఆర్డిఓ వెంకట్ రాములు, డిఎం సివిల్ సప్లై సైదులు, పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

### 57,197 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు


జిల్లాలో రైతులు పండించిన వడ్లు మొత్తం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. 382 కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు చేసి 8514 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగింది. 166 లారీల వడ్లు మిల్లుల్లో దించుకోవడం జరిగిందన్నారు. 57,197 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, వాతావరణ పరిస్థితులు ఇప్పటి కప్పుడు మండల వాట్సాప్ గ్రూప్ లో పెట్టడం జరుగుతోందని, వర్షాలు పడే అవకాశం ఉన్నప్పుడు తార్పాలిన్ లు కప్పి ధాన్యం రక్షించుకోవాలని రైతులకు సూచించారు. వచ్చే 15 రోజుల్లో జిల్లాలోని మొత్తం యాసంగి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని రైతులకు భరోసా కల్పించారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

మక్తల్ మే 12 విజన్ ఆంధ్ర మనస్తాపంతో జుట్ల వాస్(19) ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మక్తల్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ లిమిట్స్ లో చోటుచేసుకుంది. సమాచారం మేరకు.. మృతుడు మక్తల్ పట్టణం బాపునగర్ లో కుటుంబం నివాసం ఉంటూ ఇంటర్ వరకు చదివాడు. అనంతరం హైదరాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుండగా సోమవారం సాయంత్రం మక్తల్ కు వచ్చిన వాస్ మిత్రులను కలవడానికి అని వెళ్లి ఇంకా రాలేదు. ఎంతకు తిరిగి రాకపోవడంతో తండ్రి వెతకగా.. రైలు పట్టాల వద్ద శవమై కనిపించడంతో బోరున విలపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్నగర్ ఆస్పత్రికి తరలించారు.

# ప్రతి ఒక్క నిరుపేదకు సొంతం ఇల్లు

◆ ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి



పెబ్బేరు, మే 12 (విజన్ ఆంధ్ర):మండలంలో ని కంచి రావు పల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పర్యటించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందనలు తెలిపారు.మంగళవారం ఉదయం పెబ్బేరు మండలం కంచి రావు పల్లి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేఘరెడ్డి మాట్లాడుతూ సొంత ఇల్లు లేని వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు 5 లక్షల విలువగల ఇందిరమ్మ పిల్లతో తమ సొంత ఇంటి కల నెరవేరిందని స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు మాజీ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలకు ప్రతీక,ఆత్మస్థైర్యానికి,భక్తికి చిహ్నం ఆంజనేయ స్వామి

◆ హనుమాన్ జయంతి వేడుకలో మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి రూరల్ విజన్ ఆంధ్ర మే 12:హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయలల్లో (చింతల హనుమాన్,నాగవరం ఆంజనేయ స్వామి ఆలయం)హనుమాన్ దేవాలయాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ శక్తి మానవ మనుగడకు స్ఫూర్తి ఆం జనేయ స్వామిని అన్నారు.స్వామి గుడి లేని గ్రామం ఉండదని అత్యంత విశ్వాసం ప్రజలలో భక్తి శ్రద్ధలు ఇందుకు నిదర్శనం అన్నారు. చింతల హనుమాన్ దేవాలయములో రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించి వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.వేడుకలో నందిమల్ల.అశోక్, కౌన్సిలర్ మురళీ సాగర్, పెద్దముక్కలరవి, బొబ్బిలి ప్రేమ్ కుమార్,వెంకటేశ్వర గౌడ్,తోట.శ్రీను తదితరులు ఉన్నారు.

## మిషన్ శక్తిపై మహిళలకు అవగాహన



వనపర్తి,(విజన్ ఆంధ్ర) మే 12: మండలంలోని కిష్టగిరి గ్రామంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా సాధికార కేంద్రం సిబ్బంది సుమ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా వారిని స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలు దేశ నిర్మాణంలో సమాన భాగస్వాములుగా ఎదగాలంటే సామాజిక, ఆర్థిక బలోపేతం అవసరమని పేర్కొన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొంది ంచుకోవడంతో పాటు ఆర్థిక మోసాల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థిక అక్షరాస్యత సాధించాలని కోరారు. అలాగే సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలల సహాయానికి 1098, సైబర్ క్రైమ్ ఫిర్యాదులకు 1930, మహిళల గృహహింస సహాయానికి 181, పోలీస్ సహాయానికి 100, వయోవృద్ధుల సహాయానికి 14567 టోల్ ఫ్రీ నంబర్ల ఉ పయోగాలను మహిళలకు వివరించారు. కార్యక్రమంలో మహిళా సాధికార కేంద్రం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని ధర్నా



పెబ్బేరు, మే 12 (విజన్ ఆంధ్ర):పెబ్బేరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.నిరసన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన పోక్సో కేసు వ్యవహారంలో ప్రభుత్వం మరియు పోలీసుల తీరును పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు తప్పుబట్టారు, పెబ్బేర్ చౌరస్తాలో నిరసన ధర్నా చేస్తూ, అధికార యంత్రాంగంపై నిప్పులు చెరిగారు.బీసీ వర్గానికి చెందిన ఒక బాలికను బండి భగీరథ మానసిక, లైంగిక వేధింపులకు గురిచేయడం అత్యంత దుర్మార్గమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, బీజేపీ నేతలకు దండిగా మద్దతు లభిస్తోందని.. సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య ఉన్న అపవిత్ర మైత్రి వల్లే అరెస్టులు జరగడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పెబ్బేరు, మే 12 (విజన్ ఆంధ్ర):మున్సిపాలిటీ పట్టణ కేంద్రమైన పెబ్బేరు లో వైశాఖ బహుళ దశమి హనుమాన్ జన్మోత్సవ పర్వదిన సందర్భంగా మంగళవారం శ్రీ స్వయంభు మిట్ట భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు నేడు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయంలో స్వామి పల్లకి సేవ నిర్వహించడం జరిగినది.పట్టణంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలోకమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను ,పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, హనుమాన్ అష్టోత్తరం, లింగాష్టకం, కాలభైరవాష్టకం, భగవద్గీత పఠనం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో బ్రహ్మంగారి సేవా సమితి సభ్యులు, హిందూ జాగృతం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీసు భద్రత

-పరీక్షా కేంద్రాల వద్ద (144 సెక్షన్) అమలు
-జిరాక్స్ సెంటర్ల ముసివేయాలి
-జిల్లా అదనపు ఎస్పీరాజేష్ మీనా

వనపర్తి మే 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లాలోని అన్ని ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా తెలిపారు.మే నెల 13వ తేది నుండి 21వ తేది వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల సందర్భంగా, వనపర్తి జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు పరిరక్షించేందుకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.వనపర్తి జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారనీ అన్నారు.పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. ఆంక్షలు ఈ నెల 13వ తేది నుండి 21వ తేది వరకు వరకు సెక్షన్ 163 అమల్లో ఉంటుందని తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని అదనపు ఎస్పీ ఆదేశించారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతి నాదెండ్ల



వనపర్తి మే 12(విజన్ ఆంధ్ర బ్యూరో ):వనపర్తి జిల్లా భూసేకరణ j ¶“{ Ù పెబ్బేరు, వనపర్తి స్పెషల్ డిప్యూటీ బాధ్యతలు కలెక్టర్ గా తిరుపతి నాదెండ్ల బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంగళవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతి నాదెండ్ల వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు తిరుపతి నాదెండ్ల. దాదాపు ఒకటిన్నర సంవత్సర కాలం నుండి ఖాళీగా ఉన్న ఎస్.డి.సి పోస్టును ఆర్డీఓ సుబ్రమణ్యం అదనంగా బాధ్యతలు నిర్వర్తించారు.

## దొంగతనానికి పాల్పడిన ఇద్దరు మహిళల అరెస్ట్




వనపర్తి రూరల్ మే 12 (విజన్ ఆంధ్ర): వనపర్తి ఆర్టీసీ బస్టాండులో దొంగతనానికి పాల్పడిన ఇద్దరనీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు..వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ నందు ఇద్దరు మహిళలు ఆర్టీసీ బస్ స్టాండ్ లో బస్ ఎక్కుతున్న ఇద్దరు మహిళలు ఎత్తుకున్న చిన్న పిల్లల కళ్ళకు ఉన్న వెండి కడియం, కాళ్ల గొలుసులు దొంగిలిచీ వాటిని అమ్మడానికి వనపర్తి పట్టణంలోని శంకర్ గంజ్ లో అమ్మడానికి ప్రయత్నించిన ఇద్దరినీ అరెస్టు చేసిన పోలీసులు. అనంతరం వారిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## హనుమంతుడు మహా శక్తివంతుడు



పెద్దమందడి మే 12 (విజన్ ఆంధ్ర):హనుమంతుడు బలం, ధైర్యానికి, భక్తికి ప్రతీకైన ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై, స్వామి భక్తులపై ఉండాలని డిసిసి చీఫ్ , రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో చింతల హనుమాన్ దేవాలయంలో ఆంజనేయస్వామి జన్మదిన పర్వదినాన్ని పురస్కరించుకొని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అభిషేకాలు , వేదమంత్రాల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి , బి. కృష్ణ , నందిమల్ల చంద్రమౌళి, రవి కిరణ్, పాండు సాగర్, శివ,స్వామి భక్తులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు



వనపర్తి మే 22(విజన్ ఆంధ్ర బ్యూరో ):పట్టణంలోని 9వ వార్డు లక్ష్మీనరసింహస్వామి కాలనీలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ మహేశ్వరి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, చీర్ల ఆంజనేయులు, చీర్ల జనార్ధన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం బండిసాయిభగీరథ కు చుట్టమా?

- కాంగ్రెస్,బిజెపి పార్టీలో చీకటి ఒప్పందం తేటతెల్లం అయ్యింది



కొల్లాపూర్, మే 12 (విజన్ ఆంధ్ర):కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత మైనర్ యువతి కుటుంబానికి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పెంట్లవెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రాజేష్, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, పెంట్లవెల్లి బిఆర్ఎస్ పార్టీ మం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వాళ్ళు మాట్లాడారు. మైనర్ బాలికపై అకృత్యానికి పాల్పడటమే కాకుండా, ఎదురుగా 'హనీ ట్రాప్' కేసులు పెట్టి దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.బండి సంజయ్ కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి హోదాలో కేసును తప్పుతోవ పట్టించగాలని చూస్తున్నారని, వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.నిందితుడిపై పోక్సో కేసు నమోదు ,అరెస్టు చేయనిలేని పక్షంలో విద్యార్థి, మహిళా మరియు సామాజిక సంఘాలను కలుపుకొని ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి పార్టీల చీకటి ఒప్పందం ప్రజలందరూ గమనిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ యాగోస్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రఫీ, మాజీ కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్, బిఆర్ఎస్ నాయకులు ఏటూరి వెంకటయ్య, మాచర్ల రవి గౌడ్, సుధీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ విజేతలకు సన్మానం..



కల్వకుర్తి మే12 (విజన్ ఆంధ్ర):కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలంలో జేఈఈ మైన్స్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వెల్దండా మండల ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య కుమార్తె కొమ్ము హన్సిక, దాసరి లింగం కుమార్తె దాసరి అఖిల జేఈఈ మైన్స్ పరీక్షల్లో 73, 74 శాతం ఉత్తీర్ణత సాధించి మండలానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారు.వారి ప్రతిభను అభినందిస్తూ గోలి శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.8 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ లింగం, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, సీనియర్ నాయకులు జోగాయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, చుక్కాపూర్ సర్పంచ్ వీరేషం, సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు దేవేందర్, ఆనంద్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహా, శేఖర్, ఉప సర్పంచ్ కొండల్ యాదవ్, నాయకులు ప్రవీణ్, శ్రీను, గణేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



కొల్లాపూర్, మే 12(విజన్ ఆంధ్ర): పట్టణంలోని ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ హాస్పిటల్ , ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసులు పూలమాల వేసి, కొవ్వొత్తులు వెలిగించి,నర్సింగ్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి నర్సు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.రోగులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ హెడ్స్, ఇతర వైద్య సిబ్బంది , రోగులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

# కొల్లాపూర్‌లో బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

- బస్టాండ్ నుంచి ఆసుపత్రికి..గర్భిణులు,బాలింతలకు ఉచిత ప్రయాణం

కొల్లాపూర్, మే 12 (విజన్ ఆంధ్ర):కొల్లాపూర్ పట్టణంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి వచ్చే గర్భిణులు, బాలింతల రవాణా కష్టాలు తీరనున్నాయి. వారి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనాన్ని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ప్రారంభించారు. పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం (బస్టాండ్) నుంచి రామాపురం శివారులో ఉన్న మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి వెళ్లేందుకు రోగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన మంత్రి.. ప్రత్యేక చొరవ తీసుకుని ఈ వాహనాన్ని సమకూర్చారు.హైదరాబాద్‌కు చెందిన 'గుడ్ యూనివర్స్' సామాజిక సేవా సంస్థ, 'ఆర్సేసియం' సంస్థల సహకారంతో ఈ పర్యావరణహిత వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పేద రోగులకు ఈ ఉచిత రవాణా సౌకర్యం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. సురక్షితమైన, సులభతరమైన ప్రయాణాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన సేవా సంస్థలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అనుష్క, వంశీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీఐ తొలి విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కల్వకుర్తి మే 12 (విజన్ ఆంధ్ర):జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐ/ఏటీసీలలో వివిధ ట్రేడ్లలో తొలి విడత సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కల్వకుర్తి ప్రిన్సిపాల్ కె. జయమ్మ తెలిపారు.ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ కల్వకుర్తిలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్‌తో పాటు కొత్త అడ్వాన్స్ కోర్సులు అయిన మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, వర్చ్యువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ (ఖీజువీ), ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, జచీజ మెషినింగ్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్లలో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులై, 14 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు 14-05-2026 నుండి 08-06-2026 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తుల కోసం అధికారిక వెబ్‌సైట్:ITI తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ రిజిస్ట్రేషన్ కోసం ఎస్ఎస్‌సీ మెమో, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రం, ఈ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్, ఫోటో అవసరమని తెలిపారు.ఆన్‌లైన్ దరఖాస్తు ఫీజుగా రూ.100 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు ప్రభుత్వ ×{ ׍ ¿£Ø]ï ýñ' 8500461186, 8500461220, 8688760187, 8885959467 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె. జయమ్మ సూచించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్ -డబుల్ ట్రైం నీట్ పేపర్ లీక్

- డాక్టర్ సందడి దిలీప్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) మే 12: మంగళవారం కేంద్ర ప్రభుత్వం మరియు NTA కలిసి లక్షలాది మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టాయని DCC మెడికల్ హెల్త్ విభాగం నాగర్ కర్నూలు జిల్లా చైర్మన్ డాక్టర్ సందడి దిలీప్‌రెడ్డి పేర్కొన్నారు.ఈసారి దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు చీజుజు పరీక్ష రాయగా, మన రాష్ట్రం నుండి దాదాపు 70 వేల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.గతంలో కూడా చీజుజు పరీక్ష పేపర్ లీక్ అయినప్పటికీ, ఈసారి అయినా పక డ్బందీగా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్ష నిర్వ హిస్తారని అందరూ ఆశించారు. కానీ ఏ మాత్రం బాధ్యత లేకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరం.ఇప్పటికే NMC నిబంధనలను సడలిస్తూ, వైద్య ప్రమాణాలను పాటించకుండా మెడికల్ కాలేజీలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ వైద్య విద్యను ప్రమాదంలో పెట్టడమే కాకుండా, ప్రజల ప్రాణాలను కూడా ప్రమాదంలో పెడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే అధికారికంగా చీజుజు పేపర్ లీకేజ్ జరిగిన విషయం నిర్ధారణ కావడం, 180 ప్రశ్నల్లో 135 ప్రశ్నలు లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థకు మచ్చగా మారిందన్నారు.నీట్ పరీక్షను నిర్వహించే చీూూ కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తోంది కాబట్టి, ఈ ఘటనపై పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డాక్టర్ దిలీప్ రెడ్డి స్పష్టం చేశారు.విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల ఆశలు, వారి భవిష్యత్తుతో ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఖండనీయమని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ భూమి పై అక్రమార్కుల కన్ను

– అధికారుల తీరుపై గోకారం సర్పంచి ఆగ్రహం



చారకొండ,12(విజన్ఆంధ్ర ):గోకారం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోగా, ఆక్రమణదారులకే వత్తాసు పలుకుతున్నారని గ్రామ సర్పంచ్ పరశు రాములు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.మంగళవారం మండలంలోని గోకారం గ్రామంలో వివాదాస్పద భూమిని తహసిల్దార్ ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కు సర్పంచికి వాగ్వివాదం జరిగింది. ప్రభుత్వ భూమిలో జమ్ముల నారయ్య, నాగేష్‌లు అక్రమంగా ఇళ్లు నిర్మించే ప్రయత్నం చేస్తే తహసిల్దార్ ఎలా వారికి అనుకూలంగా పంచనామ చేస్తారని ప్రశ్నించారు.గతంలో ఈ విషయంపై అప్పటి తహసిల్దార్ నాగమణికి ఫిర్యాదు చేయగా, సర్వేయర్‌తో సర్వే నిర్వహించి అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించి హద్దులు కూడా ఏర్పాటు చేశారు.గ్రామానికి మంజూరైన మహిళా సమాఖ్య భవనం, బీసీ భవనం అక్కడే నిర్మించాలని నిర్ణయించి ఇసుక కూడా పోయడం జరిగిందని అన్నారు.జమ్ముల నారయ్యకు 421 సర్వే నంబర్ లో అసైన్ మెంట్ పట్టా ఉందని అది సాగు చేస్తూ మళ్ళీ గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో నారయ్య, నాగేష్‌లు మళ్ళీ ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేస్తుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వారికే వత్తాసు పలకడం తగదని అన్నారు.గతంలో జరిగిన సర్వే వివరాలను పరిశీలించకుండా ఆ భూమి నాగేష్,నారయ్యలకే చెందుతుందని పంచనామా చేసే ప్రయత్నం చేస్తే సర్పంచ్ పరశు రాములు,గ్రామస్తులు అడ్డుకున్నారు.గ్రామస్తులు అభ్యంతరం చేస్తున్నా బలవంతంగా పంచనామ ఎలా చేస్తారని ప్రశ్నించారు.రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి,నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కులకు లాభం చేకూర్చేలా అధికారులు వ్యవహరించడం తగదని ఆయన విమర్శించారు.గ్రామంలో ఎంతో మంది నిరుపేదలు ఉన్నారని, ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయితే వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.తక్షణమే పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు.

# ద్యూటీపల్లి డబుల్ బెడ్ రూమ్‌ల మంజూరులో అవినీతి జరిగిందని ఆరోపణలు

మహబూబ్‌నగర్ అర్బన్ మే 12 (విజన్ ఆంధ్ర) మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలోని ద్యూటీపల్లి శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరులో తీవ్ర అవినీతి జరిగిందని టీఎఫ్‌టీయూ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సోమవారం మహబూబ్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట టీఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ బాధితులు భారీ ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి. గట్టన్న మాట్లాడుతూ, ద్యూటీపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళ్లినప్పుడు స్థానిక పైరవీకారులు అడ్డుకుని దుర్భాషలాడుతున్నారని విమర్శించారు. కేటాయించిన ఇళ్లలో సుమారు 60 శాతం మంది అర్హులు కాని వారేనని ఆరోపించారు. అనేక మంది తమకు కేటాయించిన ఇళ్లకు తాళాలు వేసి అక్కడ నివాసం ఉండకుండా వేరే ప్రాంతాల్లో ఉంటున్నారని తెలిపారు. మరికొందరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అద్దెకు ఇచ్చి, తాము సొంత ఇళ్లలో నివసిస్తున్నారని ఆరోపించారు.అలాగే, కొంతమంది స్థానిక పైరవీకారులు రాజకీయ అండతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అక్రమంగా ఆక్రమించుకున్నారని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద వందలాది దరఖాస్తులు సమర్పించినప్పటికీ మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం స్పందించడం లేదని విమర్శించారు. అక్రమంగా ఇళ్లు పొందిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని, ఆ ఇళ్లను స్వాధీనం చేసుకుని నిజమైన అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు జలాల్ పాషా, బాధితులు మాధవి, అనురాధ, విజయలక్ష్మి, దివ్య, హనీఫా బేగం, మొహమ్మద్ బషీర్, అబ్దుల్ రెహమాన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక


వరిధాన్యం కొనుగోలులో

# జాప్యం లేకుండా చూడండి

- అధికారులు జనగణన సర్వే సమర్థవంతంగా చేపట్టాలి
- నారాయణపేట జిల్లా గృహ నిర్మాణశాఖపిడి శంకర్



ఊట్కూర్, మే 12 ( విజన్ ఆంధ్ర): రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తారని కొనుగోలు కేంద్రం వద్ద జాప్యం చేయకుండా కొనుగోలు చేయాలని నారాయణపేట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి మండల ప్రత్యేక అధికారి శంకర్ నాయక్ సూచించారు. మంగళవారం ఊట్కూర్ మండల పరిధిలోని పులిమామిడి లో వరికొనుగోలుకేంద్రం, జనగణన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి శంకర్ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా జాగ్రత్తలు పాటించాలనిఅన్నారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో వివిధ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న జనగణన కార్యక్రమం అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సమర్థవంతంగా సర్వే చేపట్టాలన్నారు. అధికారులు పారదర్శకంగా సర్వే చేపడితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంతో పాటు పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమపథకాలుఅందుతాయని అన్నారు. ఎన్యుమానేటర్లు, సూపర్వైజర్లు జనగణన కార్యక్రమం బాధ్యతయుతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిబంధనలప్రకారం సర్వే చేపట్టాలని ప్రజలు జనగణన సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్ కుమార్, పులిమామిడిసర్పంచ్ త్రివేణి చెన్నప్ప, పంచాయతీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులు సద్వినియోగంచేసుకోవాలి



ఊట్కూర్, మే 12 ( విజన్ ఆంధ్ర) రైతులు కూలీలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఊట్కూర్ ఉప సర్పంచ్ ఆర్. రమేష్,అన్నారు. మంగళవారం మండల కేంద్రం శివారులోని స్మశాన వాటికలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. వేసవికాలంలో కూలీలు జాగ్రత్తలు పాటించడంతో పాటు ఉదయమే పనులు త్వరగా చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం రైతులు కూలీలకు వరం లాంటిదన్నారు. వడదెబ్బ సోకకుండా పనులు చేసుకోవాలన్నారు. అనంతరం పాతపేట ఆంజనేయ స్వామి దేవాలయం నుండి స్మశాన వాటిక వరకు చేపట్టి రహదారి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎం. భరత్ వార్డు సభ్యురాలు సువర్ణ రవికుమార్, మాజీ వార్డు సభ్యుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలి.

- పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట, మే 12 (విజన్ ఆంధ్ర): ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా మొత్తం 9 పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకు ండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో ప్రతి పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, కేంద్రాల వద్ద గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి, పరీక్షలు వచ్చే విద్యార్థులను తనిఖీ చేసి పంపాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్



సభ్యత్వం నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

నారాయణపేట మే12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నెల రోజుల ప్రత్యేక సభ్యత్వ నమోదు కేంద్రాన్ని కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి సమావేశ కార్యాలయంలో కలెక్టర్ ప్రియాంక ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చట్టభద్ధంగా ఏర్పడ్డ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ అన్నారు. ప్రజలకు విపత్తుల్లో సేవలందిస్తుందనీ తెలిపారు. అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకొని సేవలు అందించాలని కోరారు.కార్యక్రమం లో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కె. సుదర్శన్ రెడ్డి , రాష్ట్ర రెడ్ క్రాస్ ఎం సి మెంబెర్ ఆత్మరామ్, జిల్లా జూనియర్, యూత్ కన్వీనర్ లు జొన్నల సుభాష్, నందుపటేల్, రెడ్ క్రాస్ పాట్రన్ జి.ఆర్.రెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ మంజుల, సభ్యులు ఉమేష్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- డిఎంఎచ్ఓ జయచంద్ర మోహన్




నారాయణపేట, మే12 (విజన్ ఆంధ్ర):నారాయణపేట మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత క్రికెట్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎంఎచ్ఓ జయచంద్ర మోహన్ అన్నారు.మంగళవారం క్రికెట్ శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ శంకర్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి తో కలిసి ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెటర్లు శ్రద్ధతో ఆటపై మక్కువతో శిక్షణ పొంది రాణించాలని సూచించారు. శిక్షణ శిబిరం ఇంఛార్జి రమణ మాట్లాడుతూ అండర్ 14,16,19 విభజించి మ్యాచ్ లు నిర్వహిస్తూ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు శిక్షణ ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్ లు అజయ్ కుమార్, చిన్నారెడ్డి, ప్రవీణ్, రవి కుమార్,అజీమ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనలో ఆడబిడ్డలకు న్యాయం జరగదా?

- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

నారాయణపేట, మే 12 (విజన్ ఆంధ్ర):మైనర్ బాలికపై



అత్యాచారం చేసిన బీజేపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి బగీరథ్ ను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డ లకు న్యాయం జరగదని మరో సారి నిరూపితమయ్యిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నోడికి ఒక న్యాయం! బల హీనులకు మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బీజేపీ తో ఉన్న రహస్య ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఓట్ల కోసం నిత్యం హిందువుల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు ఒక హిందూ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఎందుకు నోరు మెదపడంలేద`న్నారు.తక్షణమే బండి భగీరథను పోక్సోచట్టం ప్రకారం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ గా ఎస్.రాజయ్య

మక్తల్ మే 12 విజన్ ఆంధ్ర మక్తల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా ఎస్.రాజయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజయ్య మాట్లాడుతూ.. మక్తల్ పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా,వీధి దీపాలు, పచ్చదనం పరిశుభ్రత తో పాటు ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలను అందజేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నాగ శివ, మేనేజర్ గులం ఖాదర్ఖాన్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి పాలీసెట్ పరీక్ష కు ఏర్పాట్లు పూర్తి

- కో ఆర్డినేటర్ శ్రీనివాసులు



పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కోఆర్డినేటర్

నారాయణపేట,మే12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13వ తేదీన నిర్వహించ నున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలీసెట్--2026) పరీక్షకు నారాయణపేట జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు జిల్లా పాలీసెట్ కోఆర్డినేటర్ డా.ఎం. శ్రీనివాసులు తెలిపారు.జిల్లాలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో నారాయణపేట పట్టణంలో 3 కేంద్రాలు, కోస్గిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 1330 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు.పరీక్ష ఉదయం 11 గంటల నుంచి, కానీ 10 గంటలలోపు చేరుకోవాలని,ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించబడదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, సీసీ కెమెరాలు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

## నూతన డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం



మాగనూర్, మే 12( విజన్ ఆంధ్ర): మండలంలోని కున్సి గ్రామంలో మంగళవారం10వ వార్డ్‌లో నూతన డ్రైనేజీ వ్యవస్థకు గ్రామ సర్పంచ్ మ్యకల్ సురేష్ శ్రీకారం చుట్టారు.ఎన్నికల హామీల భాగంగా ప్రతి వాడకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చూడుతమన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలలో సిసి రోడ్లు అలాగే అభివృద్ధి కావాల్సిన అన్ని పనులు చేయడానికి తాను సిద్ధంగా ఉంటానని తెలియజేశారు అందులో భాగంగానే ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పరి రమేష్, రామ్‌చందర్, మ్యకల్ రామ్‌చందర్, శరణ్ గౌడ్, జయాప్పగౌడ్, బీరప్ప, మహదేవ్, సాయిబాన్న ,వినోద్ శ్రీనివాస్, సిద్రం అంజప్ప, నగప్పా పల్దొడి శరణప్ప సిద్దప్ప మాస్టర్ భీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డులో ప్రజాపాలన

నారాయణపేట, మే 12(విజన్ ఆంధ్ర):నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సం దర్భంగా వార్డు కౌన్సిలర్



కాకర్ల నారా యణమ్మ ,భీమయ్య అధికారులకు వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు.ప్రధానంగా శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీ,రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని అలాగే చెత్త బండ్లు 15 రోజులుగా రావడం లెదని తెలిపారు.డ్రైనేజీలు నిర్మి ంచి,సీసీ రోడ్లు వేసి ఇబ్బందులు తీర్చాలని కోరారు.అలాగే చెత్త బం డ్లు రోజు విడిచి రోజు అయినా పంపించి చెత్త తీసుకెళ్లాలని కోరా రు.అందుకు సంబంధించిన కమిషనర్ శంక ర్ త్వరలో సమ స్యలు పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ఇంజనీర్ మహేష్ ,పర్యావరణ ఇంజనీర్ భారత్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## డిజీపినీ కలిసిన మంత్రి వాకిటి ..

నారాయణపేట, మే 12 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్ ను మంగళవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన డీజీపీకి శుభా కాంక్షలు తెలిపారు.

## ఉదండాపూర్ భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

-కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష

-R&R ప్యాకేజ్ అర్హులకు పారదర్శకంగా అందాలి

- మిషన్ భగీరథ నీరు నిరంతరాయంగా ఇవ్వాలని ఆదేశం

-ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి




జడ్చర్ల,(విజన్ ఆంధ్ర),మే 11: జడ్చర్ల మిషన్ భగీరథ నీటి సరఫరా, ఉదండాపూర్ భూనిర్వాసితుల =ఆ= ప్యాకేజ్ అంశాలపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మంగళవారం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి భూనిర్వాసితులకు అందాల్సిన పునరావాసం, పరిహారం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ప్రకటించిన =ఆ= ప్యాకేజ్‌ను అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. భూనిర్వాసితుల సమస్యలను సానుభూతితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలు, తండాలు, కాలనీలకు తాగునీటి సరఫరా నిరంతరాయంగా అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా పైప్‌లైన్ సమస్యలు, మోటార్ లోపాలు లేదా నీటి సరఫరాలో అంతరాయం ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థి తండ్రికి మిలీనియం స్కూల్ ఆర్థిక సహాయం అందజేత



వెల్దండ,మే12(విజన్ ఆంధ్ర).వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన చల్లమల రామస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్ళు కోల్పోయాడు. రామస్వామి కొడుకు రాఘవేందర్ కల్వకుర్తి పట్టణంలోని మిలీనియం స్కూల్ లో చదువుతున్నాడు. ప్రమాద విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం మంగళవారం రామస్వామి , ఆయన కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ శారద చెన్నయ్య తో కలసి పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ. 15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థి రాఘవేందర్ చదువులకు తమ సహకారం ఎల్లపుడు ఉంటుందని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరుణాకర్ , దీపికా , ప్రిన్సిపాల్ రేణుధర్ , ఆనంద్, రవి , నీలిమ, భాను , మాస్టర్ కుమార్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు సాయి, సత్యం , మల్లేష్ , రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు బొడ్రాయికి జలాభిషేకం



విజన్ ఆంధ్ర , మిడ్జిల్ మే 12గ్రామ దేవతల బొడ్రాయి ఏడవ వార్షికోత్సవ సందర్భంగా ఇదమ్మ దేవాలయంలో సర్పంచ్ ఎడ్ల శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు . అనంతరం ఆలయంలో పూజలు, సాయంత్రం వేళలో కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాంధాత ఇదమ్మ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, తిరుపతి, గ్రామ నాయకులు రామ్ గౌడ్ , హరి గౌడ్, శ్రీనివాస్, గోపాల్ , జగన్, వెంకటయ్య, శేఖర్, రాఘవేందర్, మల్లేష్, నరేందర్, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసింది : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ అర్బన్ మే 12 (విజన్ ఆంధ్ర) మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎంబీసీ జూనియర్ కళాశాలలో ముడా నిధుల రూ.18 లక్షలతో నిర్మించనున్న టాయిలెట్ భవనానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యాసంస్థల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమై, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.ఎంబీసీ జూనియర్ కళాశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కళాశాల నుంచి మరెంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే కళాశాల తరగతి గదులను పరిశీలించి, అక్కడి వసతులు, సౌకర్యాలు మరియు అందిస్తున్న కోర్సుల వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ పీకే తిమోతిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, నాయకులు చిన్న రాజు, టైటర్ రాజేందర్, సామెల్ దాసరి, ఎంబీసీ చర్చ్ ఉపాధ్యక్షులు జాకబ్ డేవిడ్ స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు,బీఆర్ఎస్ పార్టీ కి కాంగ్రెస్ నేతల హెచ్చరిక

-అభివృద్ధిపై బీఆర్ఎస్ కు అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు సవాల్

-గత పదేళ్ల భూకబ్జాలపై తేల్చుకుందాం కాంగ్రెస్

-వ్యక్తిగత దూషణలు చేస్తే ఖబర్దార్ అంటూ బీఆర్ఎస్ కు హెచ్చరిక




జడ్చర్ల / నవాబు పేట,(విజన్ ఆంధ్ర)మే 11:ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని నవాబ్ పేట మండలం కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. నవాబ్ పేట మండల కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి పై అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగంగా మాట్లాడుకుందాం రండి అని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. భూ కుంభకోణాలపై తేల్చుకుందాం భూ కుంభకోణాలపై ఎవరి వైఖరి ఏమిటో తేల్చుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు అధికారం లో ఎవరు భూకబ్జాలు చేశారో, ఎవరు పేదల భూములు లాక్కున్నారో ప్రజలకు తెలుసని అన్నారు. వ్యక్తిగత దూషణలు మానుకోండి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. రాజకీయ విమర్శలు చేయండి కానీ వ్యక్తిగత ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి, తాణెం సురేష్, మాజీ ఎంపీటీసీ. భాగ్యశ్రీ, నర్సింహులు గుండేటి.యాదయ్య, చిర్ప సత్యం, బంక.వెంకటయ్య, రాములు, శివకుమార్, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు

మహబూబ్ నగర్ అర్బన్ మే 12 (విజన్ ఆంధ్ర) ప్రజా ఆరోగ్య





వ్యవస్థకు నర్సుల సేవలే కీలకమని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్నిపురస్కరించుకొని నర్సులను శాలువాలతో సత్కరించి మిఠాయిలు పంచుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి గ్రేడ్-2 సూపరింటెండెంట్ సునీత, నర్సింగ్ ఆఫీసర్లు ప్రవళిక, శ్రీదేవి, శ్రావణి, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## కేంద్రమంత్రి తనయుడిని వెంటనే అరెస్టు చేయాలి-మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్, మే 12 విజన్ ఆంధ్ర రాష్ట్ర హోం శాఖ కేంద్ర సహాయ మంత్రి తనయుడు బండి సంజయ్ కుమారుడు బండి బండి భగీరథ్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం లో జరుగుతున్న పనులలో నాణ్యత పూర్తిస్థాయిలో లోపించిందని నాణ్యత లేని పనులు కొనసాగిస్తే సహించేది లేదని ప్రజాధనాన్ని వృథా చేస్తే మేము ఊరుకోమని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల ఇసుక విషయంలో కూడా కమిషన్లు కొందరు తీసుకుంటున్నారని వారి పేర్లను త్వరలో ప్రకటిస్తానని అన్నారు.బండి భగీరథ్ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడి 15 రోజులు గడుస్తున్న పోలీసు యంత్రాంగం బండి సంజయ్ కుమారున్ని అరెస్ట్ చేయకపోవడం సిగ్గుచేటనిహాహాఅన్నారు. మైనర్ కేసు నమోదైనా బండి భగీరత్ ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న మహిళా కాంగ్రెస్ నేతలు బిజెపి మహిళ నేతలు బండి భగీరథ విషయం పట్ల ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు జుట్ల చిన్న హనుమంతు, అమ్మపల్లి సర్పంచ్ నరసింహ, మన్నాన్ మరియు టిఆర్ఎస్ నాయకులు గార్లపల్లి నరసింహారెడ్డి, జి .ఈశ్వర్ యాదవ్, బీరప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాతుల పై అక్రమ కట్టడాలు తొలగింపు



గద్వాల మే 12( విజన్ ఆంధ్ర)గద్వాల పట్టణ ప్రజలకు అంతరాయం కలగకుండగా ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ స్థలాల్లో ఫుట్పాతులపై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలను తొలగిస్తున్నట్లు మున్సిపల్ అధికారుల, ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణలో ఇట్టి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గద్వాల పట్టణ ప్రజల సేఫ్టీని దృష్టిలో పెట్టుకుని ఫుట్ పాతులపై ఏర్పాటు చేసుకున్న వివిధ రకాల డబ్బాల వల్ల ప్రజలకు ఎలాంటి ఆ సౌకర్యం కలగకుండా (వాహనాల రద్దీ విషయంలో గానీ కాలనీవాసులు నడిచి వెళ్లే విషయంలో గాని) ఉండేందుకే వాటిని తొలగిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు. గద్వాల జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో డబ్బాలను తొలగించడం జరుగుతుంది.

## ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ని సన్మానం



అయిజ మే 12( విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సిడిఎస్టి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యులుగా అలంపూర్ నియోజక వర్గం నుంచి ముగ్గురు సభ్యులు డి. నరసింహులు (అలంపూర్), మాల మల్లిఖార్జున్ (అయిజ),భుక్య శైలజ (అయిజ) లు మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ శాలువ కప్పి వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శేక్షావలి ఆచారి, మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కలిసిన ఎల్లందొడ్డి సర్పంచ్



గట్టు మే 12 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గట్టు మండలం పరిధిలోని ఎల్లందొడ్డి గ్రామ సర్పంచ్ సుజాత నరసింహులు మంగళవారం గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వక కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, పిఏసిఎస్. ఛైర్మెన్ వెంకటేష్, సీనియర్ నాయకులు రామకృష్ణ రెడ్డి, నాయకులు తిమ్మప్ప, సోమన్న, హనుమంతు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ శోభయాత్ర

ఐజ మే 12 విజన్ ఆంధ్ర జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా పల్లకి మోసి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అయిజ పట్టణ అధ్యక్షుడు తెలుగు నరసింహా, మండలాధ్యక్షుడు గోపాలకృష్ణ, కె.ఆర్ అశోక్, హనుమాన్ భక్తులు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రాధాన్యతను తెలుసుకోవాలి

–అదనపు కలెక్టరు మధుమోహన్



గద్వాల మే 12 (విజన్ ఆంధ్ర)ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తో ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సమగ్రంగా రూపొందించవచ్చని, దీని ప్రాధాన్యతను సంబంధిత అధికారులు తెలుసుకోవాలని అదనపు కలెక్టరు మధుమోహన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై గద్వాల మండలం, మున్సిపాలిటీ అధికారులతో సమావేశమై మాట్లాడారు. గద్వాలలో ఎస్ఐ ఆర్ ప్రక్రియ చాలా తక్కువ శాతం కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవెల్ అధికారులు తమ పోలింగ్ స్టేషన్ల పరిధిలో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం కావడానికి సూపర్వైజర్ల సహకారం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

అలంపూర్ మే 12 (విజన్ ఆంధ్ర)వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ లలో కొనుగోలు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుప్పల వద్ద ఆరబెట్టిన దాన్యం తేమ శాతాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో ఆరబెట్టిన దాన్యం తడవకుండా టార్పాలిన్ లు వినియోగించాలన్నారు. ధాన్యం బస్తాలను లారీలోకి లోడ్ చేయడాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వివిధ సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటనలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, ఏఈఓ నరేష్, తదితరులున్నారు.

## హనుమాన్ జయంతి భజన పోటీలు ప్రారంభం




అయిజ మే 12(విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో 5వ వార్డు పర్దిపురంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన భజన పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, జిల్లా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేష్ గౌడ్ హాజరై భజన పోటీలను ఘనంగా ప్రారంభించారు.భజన పోటీలు సందర్భంగా భక్తి వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎస్. మద్దిలేటి, యుగేందర్, మైనర్ బాబు, మహబూబ్ పాషా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగ, మాల మల్లికార్జున్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కవిత పార్టీలోకి కీలక నేత..?



అలంపూర్ మే 12( విజన్ ఆంధ్ర)అలంపూర్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మాజీ ఎమ్మెల్యే అబ్రహంను టిఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) లోకి ఆహ్వానించినట్లు సమాచారం. ఈ మేరకు కల్వకుంట్ల కవిత స్వయంగా అబ్రహంతో ఫోన్లో చర్చలు జరిపినట్లు అబ్రహం సన్నిహిత వర్గాలు తెలిపారు. అబ్రహంకు ఉన్న బలమైన అనుచర వర్గం దృష్ట్యా ఆయన చేరికతో రాజకీయ సమీకరణాలు మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉ ంది...

## ఘనంగా ప్రహ్లాద రావు వివాహ వార్షికోత్సవ వేడుక



మల్దకల్,మే12 (విజన్ ఆంధ్ర)ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు పద్మావతమ్మ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుక ఆయన స్వగృహంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుక జరుపుకున్నారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ ప్రహ్లాద దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు మాజీ సర్పంచ్ నరేందర్ ఉప్పరి నారాయణ రవి గౌడ్ మనోహర్ శ్రీనివాసులు వీరారెడ్డి దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.:

## శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ, పరశురాముడు స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



మల్దకల్ మే 12( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలో శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారు పరశురాముడు స్వామి దేవాలయం గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే కి మాజీ మార్కెట్ చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, ఆలయం ఛైర్మెన్ ప్రహల్లాద రావు నాయకులు విక్రమసింహారెడ్డి, వెంకటన్న, వీరన్న గౌడ్, నరేందర్, మధు నాయకి నర్సింహాలు, లక్ష్మన్న, సవారన్న, పరశురాముడు, ప్రవీణ్, తిమ్మరాజు, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.